www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 11 జులై 2024
5
కాకినాడ



ఉప్పాడ తీరంలో సాగర్ కవచ్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

సముద్రతీరంలో ఉగ్రవాదులు చొరబడితే ఎలా ఎదుర్కోవాలో అనే దానిపై ఉప్పాడ సముద్ర తీరంలో బుధవారం సాగర్ కవచ్ కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు సిబ్బందితో నేమం నుంచి కోనపాపేట వరకు తీరం వద్ద నిఘా పెట్టారు. ముఖ్యంగా సముద్రంలో నుంచి తీరప్రాంతాల్లో అలజడి సృష్టించడానికి ఉగ్రవాదులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సాగర్ కవచ్ ద్వారా ప్రజలకు తెలుస్తుందని ఎస్ఐ తెలిపారు. రెండురోజులపాటు తీరంలో నిర్వహిస్తామని తెలిపారు.


ఉప్పాడ సెంటర్లో గస్తీ కాస్తున్న పోలీసులు

చదువుకొనేదెలా?


- ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీ'జులుం'
- భారీగా పెంచి వసూలు చేస్తున్న యాజమాన్యాలు
- అధిక ధరలకు పుస్తకాలు,యూనిఫాం అమ్మకాలు
- గగ్గోలు పెడుతున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పిల్లలకు మెరుగైన విద్య కోసమో లేక ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్లనో పలువురు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో చేరుస్తున్నారు. డబ్బున్న వారి మాటలెనా ఉన్నా మధ్యతరగతి వర్గాలు సైతం వాటి వైపే మొగ్గు చూపుతున్నారు. వారి బాలహీనతల్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రయివేటు యాజమాన్యాలు భారీగా ఫీజులు దండుకుంటున్నాయి. ఈ ఫీజుల భారం భరిచలేం బాబోయ్ అని గగ్గోలు పెడుతున్న పరిస్థితులు నెలకున్నాయి.

మాయ మాటలు చెప్పి

తమ పాఠశాలల్లో చేర్పించండి..విద్యార్థికి ఉజ్వలమైన భవిష్యత్‌ను ఇస్తాం అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలతో యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వలలో వేసుకుంటున్నాయి. ఆయా విద్యాసంస్థల ప్రతినిధులు పదే పదే విద్యార్థుల ఇళ్లకు తిరుగుతూ తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి విద్యా వ్యాపారం అనే ముగ్గులోకి దింపుతున్నారు. పుస్తకాలు, నోటు బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, చివరికి బూట్లు కూడా తామే తక్కువ ధరకు అందిస్తామంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. మే వారాంతం నుంచే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ గ్రామాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఈ హడావుడి చేశాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 1,800 వరకూ ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలున్నాయి. ఏటా 3.50 లక్షల మంది వరకూ విద్యార్థులు వీటిలో విద్యను అభ్యసిస్తున్నారు.



డొనేషన్ల పేరుతో...

డొనేషన్ పేరిట రూ.10 వేలు మొదలుకుని రూ.50 వేలు వరకూ వసూలు చేస్తున్నారు. సంవత్సరం పొడవునా ఫీజుల రూపంలో ప్రయివేటు స్కూళ్లు రూ.30 వేల నుంచి రూ.60 వేలు, కార్పొరేట్ స్కూళ్లు రూ.లక్షల్లో దోచుకుంటున్నారు. యూనిఫాం, బూట్లు, టై, పుస్తకాల పేరుతోనూ దోపిడీ సాగుతోంది. పుస్తకాలకు రూ.5 వేలు నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నారు.

నియంత్రణ ఏది..?

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు నచ్చిన రీతిలో ఫీజులను వసూలు చేస్తున్నా నియంత్రణ లేకపోవడంతో తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నాయి. మరోవైపున నిబంధనలను ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు తుంగలోకి తొక్కుతున్నాయి. పదో తరగతి, ఇంటర్ చదివిన వారితో తక్కువ జీతాలు ఇచ్చి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బిఇడి, డిఎడ్ చేసి శిక్షణ పొందిన వారితో విద్యనందించాలనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా విద్యార్థులు చదువుల్లో వెనుకబడి పోతున్నారు. వేలకు వేలు ఫీజులు కట్టినా ఫలితం మాత్రం రావడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నాయి. రెట్టింపు ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం రూ.10 వేలు నుంచి రూ.20 వేలు పెంచి వసూలు చేస్తున్నారు. డొనేషన్ల పేరుతో తల్లిదండ్రులను దోచేస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరంలో ఉన్న కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యానికి అడ్డూఅదుపూ లేకుండా పోతోంది.

ఫీజులను నియంత్రించాలి

నిబంధనలకు విరుద్ధంగా ప్రతీ సంవత్సరం భారీగా ఫీజులను వసూలు చేస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాలకు చదువు భారంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రయివేటు యజమాన్యాల ధన దాహాన్ని అరికట్టాలి.

- ఎం.గంగాసూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కెఎస్‌సిసెల్ 43వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పట్టణాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.194.42 కోట్లు రావలసి ఉందన్నారు. కెఎస్‌సిసిఎల్ ప్రాజెక్టు కింద వివేకానంద పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా 40 టిపిడి కెపాసిటీ బయో-మెథనేషన్ ప్లాంట్ (వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణం, సరఫరా, ఇన్‌స్టాలేషన్, స్థలాన్ని చొల్లంగి నుంచి దుమ్ములపేటకు మార్చడం వంటి అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, ఎడిసి సిహెచ్.నాగ నరసింహారావు, ఎస్ఇ పి.వెంకటరావు, కేఎస్‌సిసిఎల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ జెవిఆర్.మూర్తి, స్వతంత్ర డైరెక్టర్ టివిఎస్.కృష్ణకుమార్, కంపెనీ సెక్రటరీ ఎం.ప్రసన్న కుమార్, ఇఎన్‌సి పబ్లిక్ హెల్త్ ఆనందరావు పాల్గొన్నారు.

రాక్ కార్మికులకు అండగా కార్మిక సంఘాలు



రాక్ పరిశ్రమ వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - సామర్లకోట

రాక్ సిరామిక్స్‌లో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటూ సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. బుధవారం రాక్ సిరామిక్స్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ, ఆశ, మిడ్డేమిల్, భవన నిర్మాణ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు రాక్ సిరామిక్స్ కార్మికుల పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు దాడి బేబి మాట్లాడుతూ కార్మికులను అకారణంగా పరిశ్రమ నుంచి గెంటివేయడం దారుణమన్నారు. పూటగడవని కార్మికుల జీవితాలతో రాక్ యాజమాన్యం చెలగాటం ఆడుతుందని అన్నారు. సిఐటియు సామర్లకోట మండల కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ రాక్ సిరామిక్స్ యాజమాన్యం సమస్య పరిష్కరించకుండా కార్మికులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తుందన్నారు. గురువారం జరిగే జాయింట్ మీటింగ్‌లో సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నామని, లేనినక్షంలో 12వ తేదీ నుంచి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎస్తేరు రాణి, తలారి నాగమణి, లోవకుమారి, సత్య, గడిగట్ల సత్తిబాబు, వడ్డి సత్యనారాయణ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థికి ఆలిండియా 12వ ర్యాంక్

ప్రజాశక్తి - గండేపల్లి


విద్యార్థి మానస

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థిని గరికిన మానస గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్(జి-పాట్)లో ఆల్ ఇండియా 12వ ర్యాంకు సాధించింది. ఈ సం దర్భంగా విద్యార్థిని మానసను ఆదిత్య విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్, అధ్యాపకులు అభినందించారు.

ఏలేరుకు గోదావరి జలాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరుకు గోదావరి జలాలు చేరుకుంటున్నాయి. ఏలేరు రిజర్వాయర్‌లోకి 1268 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. రిజర్వాయర్‌లో 6.16 టిఎంసిల నీరు చేరుకున్న తరువాత పిఠాపురం, పెద్దాపురం, కిర్లంపూడి, జగ్గంపేట మండలాల ఆయకట్టుకు ఏలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. .


ఏలేరు రిజర్వాయర్‌లోకి ప్రవహిస్తున్న గోదావరి జలాలు

కదం తొక్కిన కార్మిక లోకం

- డిమాండ్స్ డే సందర్భంగా వివిధ రూపాల్లో నిరసనలు
- సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్

జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా కార్మికలోకం కదం తొక్కింది. అంగన్‌వాడీ, ఆశా, భవన నిర్మాణ, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, ఇతర కార్మిక రంగాలకు చెందిన కార్మికులు రోడ్డెక్కి నినదించారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం చేసి లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం


కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు

కాకినాడ నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. కాకినాడ నగర సిఐటియు కన్వీనర్ మలకా వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్మికులకు వ్యతిరేకంగా ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి ఎపిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, నగర సిఐటియు కో కన్వీనర్ పలివేల వీరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమప్రభ, వెంకటలక్ష్మి, ప్రజావాణి, ఆశాలు ఎం.పద్మావతి, అప్పరాజు పాల్గొన్నారు. **పెద్దాపురం** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతికుమార్, నాయకులు ఎస్.శ్రీనివాస్, దాడి బేబీ, తులసి పాల్గొన్నారు. **గండేపల్లి** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ చిరంజీవికి అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశ్వరి, లలిత తదితరులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి.అప్పారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, జివి.సుబ్బిరెడ్డి పాల్గొన్నారు. **ఏలేశ్వరం** పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాకరపల్లి సునీత, ఎన్.అమలావతి, ఎం నాగలక్ష్మి, పి.నూకరత్నం, జి. తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యరకమంలో సిఐటియు కార్యదర్శి రొంగుల ఈశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు అల్లాడి లక్ష్మి, ఎస్.హేమలత, మరియ, ఎన్.సాల్మన్ రాజు పాల్గొన్నారు. **కాజులూరు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు వరలక్ష్మి, ప్రసన్న, నందికొల్ల నాగమణి, సలాది లక్ష్మి, అన్నవరం తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి నరవ సురేష్‌కుమార్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎస్తేరురాణి, నాగమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం ప్రసాదరావు, ఎస్‌కె ఫాతిమా, మహాలక్ష్మి, వాణి, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** కోటనందూరు, తుని కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగిన ధర్నా సిఐటియు మండల కార్యదర్శులు ఎస్‌కె పద్మ, నక్కల శ్రీనివాస్, వై.ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రవణమ్మ, మరియారత్నం, దుర్గ సత్యవతి పాల్గొన్నారు. **పెదపూడి** సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.కనకదుర్గ, జి సత్యవతి, ఉమావతి, పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.ఆదిలక్ష్మి, పద్మజ, అనంత లక్ష్మీ పాల్గొన్నారు.



పెద్దాపురంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు




పిఠాపురంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు


తునిలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకురాలు పద్మ


ఏలేశ్వరంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు

కార్టూ'నిజం'



అర్ధాంతరంగా ముగిసిన సమావేశం

-సమావేశానికి ప్రజా ప్రతినిధుల భర్తలు హాజరు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పాడ సర్పంచ్ భర్త

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సమస్యలపై చర్చలేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోయింది. బుధవారం ఎంపిపి కార్య సుధా వ్యక్తిగత కారణాలతో సమావేశానికి హాజరుకాకపోవడంతో వైస్ ఎంపిపిలు చెత్తుబత్తిన సురేష్‌కుమార్, మాదిరెడ్డి దొరబాబు అధ్యక్షతన సమావేశం ప్రారంభం అయింది. అయితే కొంతమంది మహిళ సర్పంచులు, ఎంపిటిసిలకు బదులుగా వారి వారి భర్తలు సమావేశానికి హాజరుకావడం చర్చానీయాంశంగా మారింది. భార్యల స్థానంలో భర్తలు సమావేశంలో పాల్గొని సమస్యలపై అధికారులను నిలదీయడంతో అధికారులు అసహనానికి గుర య్యారు. సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులకు సమాధానాలు చెప్పాలా? లేక వారి భర్తలకు సమాధానాలు చెప్పాల్సి రావడంపై అధికారులు గుసగుసలాడుకున్నారు. వచ్చే సమావేశానికి ప్రోటోకాల్ ప్రకారమే సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ నారాయణరావు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే క్రమంలో గందరగోళం ఏర్పడటంతో సమావేశం తూతూమంత్రంగానే ముగిసిపోయింది.

పంప్‌హౌస్ నుంచి సాగునీరు విడుదల


బటన్ నొక్కుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని సోమవరం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. బుధవారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో తొలుతగా పంప్ హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రైతులందరికీ నీరు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని, 1962 నుంచి నిర్విరామంగా పనిచేస్తున్న పంపింగ్ స్కీం ఆంధ్ర రాష్ట్రంలో ఏదైనా ఉందంటే అది సోమవరం పంపింగ్ స్కీం అని అన్నారు. ఏలేరు నీటిని పంపుల ద్వారా లిఫ్ట్ చేసి సోమవరం, ఇర్రిపాక, బూరుగుపూడి, కృష్ణవరం గ్రామాల పరిధిలోని 1200 ఎకరాలకు 22 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, జంపన సీతారామచంద్రవర్మ, కొత్త కొండబాబు, నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల పద్మనాభం, సూది శ్రీను, మంచికంటి శ్రీను, జంపన రవి వర్మ, బస్వా చినబాబు, పాల్గొన్నారు.

ఆదిత్యలో ఆక్వా రైతుల దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఆదిత్య యాజమాన్యం ప్రతినిధులు

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, మత్స్య శాఖల ఆధ్వర్యంలో జాతీయ ఆక్వా రైతులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నీలి విప్లవ, భారతీయ జలచరాల పితామహుడు డాక్టర్ హీరాలాల్ చౌదరి చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ కోర్సులతోపాటు జీవశాస్త్రం మరియు మత్స్య శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఫిషరీస్ లేబరేటరీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ప్రిన్సిపల్ సుమలత మాట్లాడుతూ ప్రతీ ఏడాది జూలై 10న జాతీయ చేపల రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ సిఇఒ దయాహున్ ఖోంగ్లాకృత్రిమ మేధస్సును ఉపయోగించి ఆక్వా ఉత్పత్తిని పెంచే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐఎఫ్ఇ సైంటిస్ట్ డాక్టర్ శ్యామల, డాక్టర్ పి.సాయిబాబా, సూర్యారావుదొర, మధు తాళ్లూరి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణపాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చాగల్లు

భార్యాభర్తల మధ్య వివాదాల నేపథ్యంలో చాగల్లుకు చెందిన దొంగ వెంకటరామకృష్ణ(37) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామంలో బుధవారంజరిగింది. ఇందిరమ్మ కాలనీకి చెందిన దొంగ వెంకటరామకృష్ణకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య విభేదాల నేపథ్యంలో రెండు ఏళ్ల నుంచి ఒంటరిగా జీవిస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం తన ఇంటిలో స్లాబ్‌కి ఉన్న హుక్కుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి బుల్లియ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ వి.నాగరాజు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కడియం

కడియం మండలం పొట్టిలంకలో ఈ నెల 8న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. ఈ నెల 8వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో గుర్తుతెలియని సుమారు 60 ఏళ్ల వయసు గల వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు కడియం పోలీసులను సంప్రదించాలని సూచించారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కోరుమిల్లి ఏటి గట్టు వద్ద మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు అంగర ఎస్ ఐ అంబటి వరదేశ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ముందస్తు సమాచారం మేరకు కోరుమిల్లి లో వాహనాలు తనిఖీ చేస్తుండగా కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెంకు చెందిన ఈవీ ధర్మారావు మద్యం తరలిస్తున్నాడని గుర్తించి అతనిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుండి రూ.3648 విలువ చేసే మద్యం బాటిల్స్‌ను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకున్నట్లు ఎస్ ఐ వరదేశ తెలిపారు

దయేరియాపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీలోని బాబాజీనగర్‌లో డయేరియాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పరిశుభ్రతను పాటించండి, స్టాప్ డయేరియా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎఎన్ ఎం.రోజా, ఆసుపత్రి సిబ్బంది ప్రసాద్, ఎం.రత్నం, పూజిత, శుభ పాల్గొన్నారు.

కట్టమూరులో 'పొలంబడి'

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలానికి చెందిన కట్టమూరులో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కె.సంజయ్ కుమార్ పాల్గొని రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంబడి 14 వారాలు జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన రైతులందరూ 14 వారాలు పొలం బడికి హాజరు కావాలన్నారు. పొడి విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడిది శ్రీనివాస్, అడపా గంగాధరం, మాదిరెడ్డి రామకృష్ణ, పి సుబ్బారావు, వ్యవసాయ సహాయకులు విజయదుర్గ, అమృత, జ్యోతి పాల్గొన్నారు.

డ్రైవింగ్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ద్విచక్ర వాహనాల నడిపే క్రమంలో పూర్తి అవగాహన అవసరమని ప్రత్తిపాడు కోర్ట్ ప్యానల్ న్యాయవాది బుగతా శివ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవరం విజ్ఞాన జ్యోతి కళాశాల ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్‌పై కనీస అవగాహన లేకుండా, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీటుబెల్ట్ లేని ప్రయాణాలతో ఎందరో యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ సతీష్‌బాబు మాట్లాడుతూ లైసెన్స్, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపితే వాహనాన్ని సీజ్ చేస్తామని, వారి తల్లిదండ్రులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యాయవాది అవసరాల దేవి నూతన చట్టాలు, శిక్షలను వివరించారు.

రేబిస్ మృతిపై అనుమానాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీ జిల్లా వారి పేటకు చెందిన మందనక్క తనుకురాజు (60) రేబిస్ వ్యాధితో ఈ నెల 6న మృతి చెందారు. ఉపాధి కూలీగా పని చేసే తనుకు రాజు జూన్ 3న కుక్క కాటుకు గురయ్యాడు. అదేరోజు తాళ్లరేవు సిహెచ్‌సిలో యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయించుకున్నాడు. పూర్తి స్థాయిలో నాలుగు డోసులు తీసుకున్నాడు. అయితే తరువాత ఆరోగ్యం క్షీణించడంతో కాకినాడ తరలించారు. పరిస్థితి విషమించి జూలై 6న మృతి చెందారు. యాంటీ రాబిస్ వ్యాక్సిన్ తీసుకున్నా ఆయన మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యాక్సిన్ ఇచ్చే సమయంలో తగిన మోతాదులో డోసు ఇవ్వలేదేమోనని వైద్యులు చెబుతున్నారు. మృతి చెందిన వ్యక్తికి సరిపడినంత మోతాదు ఇవ్వలేదా? ఇచ్చి ఉంటే మరణం ఎందుకు సంభవించింది? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక సిహెచ్‌సి సూపరింటెండెంట్ శిరీషను వివరణ కోరగా మరణం ఏ విధంగా సంభవించిందో ఎలా చెప్పగలం అని ప్రశ్నించడం గమనార్హం. ఈ మరణంపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

13న పెద్దాపురం మండల పరిషత్ సమావేశం

పెద్దాపురం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 13న జరుగుతుందని ఎంపిడిఒ ఉషారాణి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరుగుతుందన్నారు. మండల పరిధిలోని 23 గ్రామాలకు సంబంధించిన సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ప్రభుతేజను ఎవరు గాయ పరచలేదు : సిఐ

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని రేచర్ల పేటకు చెందిన కుంచె ప్రభుతేజను ఎవరు గాయపరచలేదని సిఐ నాగేశ్వర్ నాయక్ వెల్లడించారు. బుధవారం 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం సుమారు 11.45 గంటల సమయంలో రేచర్లపేటకు చెందిన కుంచె ప్రభుతేజ తీవ్రగాయాలతో కోర్టు ఆవరణలోకి వచ్చి తన విరోధులు చాకుతో దాడి చేశారని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే పట్టించుకోలేదని అందుకే కోర్టుకి వచ్చినట్లు చెప్పి వీడియోలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిందన్నారు. దీనిపై పోలీసులు ప్రాథమిక విచారణ చేయగా అతను చెప్పిన ప్రదేశంలో ఎటువంటి గొడవలు జరగలేదన్నారు. ఇదే వ్యక్తి 2021లో ఇలాగే తనకు తాను గాయాలు చేసుకుని వాటిని తీవ్ర రక్తగాయాలుగా హల్చల్ చేసి హాస్పిటల్‌లో జాయిన్ అయ్యాడని, దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అది వాస్తవం కాదని కేసును రిఫర్ చేయడం జరిగిందన్నారు. అలాగే మరో కేసులో తన పూరిపాకను తానే కాల్చుకుని స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అది వాస్తవం కాదని తేలిందని చెప్పారు. మరోసారి కలెక్టరేట్ ముందు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడని, దానిపైనా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బుధ వారం ఒక కేసులో ముద్దాయిగా ఉన్న ప్రభుతేజ కోర్టులో వాయిదాకు హాజరుకావాల్సివుందని, ఈ నేపథ్యంలోనే అతనారు గాయాలతో కోర్టుకు తనపై దాడి జరిగినట్లు చెప్పాడని, దానిపై విచారించగా ఎటువంటి సంఘటన జరిగిన తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. అతనికి గాయాలు ఎలా అయ్యాయి అనేది పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

పొత్తు ధర్మాన్ని పాటించాలంటూ నిరసన

ప్రజాశక్తి - గొల్లప్రోలు (పిఠాపురం)

అపర్దేవుడి ఆలయ నిర్వహణ బాధ్యతలలో పొత్తు ధర్మాన్ని పాటించాలని టిడిపి శ్రేణులు బుధవారం నిరసన చేపట్టారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని అపర్దేవుడి గుడి నిర్వహణ బాధ్యతలు విషయంలో గతంలో టిడిపి,జనసేన మధ్య మర్యాద పోటు చేసుకున్న విషయం విదితమే. అధికారం చొరవతో ఆపుదేవ గొడవ సద్దుమ జిగింది. బుధవారం గుడికి సంబంధించిన తాళాలు జనసేన నాయకుల చేతుల్లోకి చేరడంతో ఆలయ బాధ్యతల వివాదం తిరిగి తెరమీదకు వచ్చింది. దీంతో గ్రామ టిడిపి శ్రేణులు ఆలయ సమీపంలో టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు జి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం వెనుక గ్రామస్తులందరి కృషి ఉందన్నారు. కూటమి పార్టీలు ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో కేవలం జనసేన పార్టీ నాయకులకు తాళాలు అప్పగించడం సబబు కాదన్నారు. గుడి నిర్వహణ బాధ్యతలలో టిడిపి శ్రేణులను కూడా భాగస్వాములు చేయాలని కోరారు.

ఆధునిక సాంకేతిక సాగుతో ఆదాయం

ప్రజాశక్తి - కాజులూరు

ఆధునిక సాంకేతిక పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఆదాయం పెరగడంతోపాటు, ఖర్చు తగ్గుతుందని జిల్లా వ్యవసాయ సంచాలకులు జె.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం గొల్లపాలెం రైతు సేవా కేంద్రంలో కాజులూరు, తాళ్లరేవు మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బందికి పొలంబడిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల్లో 2.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతులు, కౌలు రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించుకున్నట్లయితే ఖర్చులు తగ్గి అదనపు ఆదాయం రావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఇష్టానుసారంగా మందులను వినియోగిస్తున్నారని, దీనివల్ల ఫలితం ఉండదన్నారు. రైతు సేవ కేంద్రంలో శిక్షణ పొందిన సిబ్బంది సూచనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కె.బాబూరావు, అశోక్ , ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే

ప్రజాశక్తి - యానాం

స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం డిమాండ్స్ డే సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గుడే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను, భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. యానాం పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపులను తెరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం, నిత్యవసర వస్తువులు



సరఫరా చేయాలన్నారు. అనంతరం ఆర్ఎఒ మునిస్వామికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కె.సత్యనారాయణ, ఇళ్ల శ్రీనివాస్, మధు, సబ్బతి రాంబాబు, తిరుకోటి శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొమ్ముపురుగు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కనకాలపేట కవల కోటేశ్వరరావు కొబ్బరి తోటలో రైతులకు కొబ్బరిలో కొమ్ము పురుగు నివారణపై డిప్యూటీ డైరెక్టర్ శివ సుబ్రహ్మణియన్ రైతులకు బుధవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం కొమ్ము పురుగు నివారణ, ఫెరమోన్ ఎరలు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిక్కాల జోగిరాజు, ఫీల్డ్ మెన్ కెవి.సుబ్బారావు, ఐకె.ఖాన్, విజయకుమార్, చినబాబు పాల్గొన్నారు.

గోదారిలా... రహదారి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురం మెయిన్ రోడ్డు కొద్దిపాటి వర్షానికే గోదారిని తలపిస్తుంది. ఈ ప్రాంతంలో మెయిన్‌రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు బయటకు పోయే అవకాశం లేకపోవడంతో ఆ రోడ్డున వెళ్లే ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మెయిన్ రోడ్డు ఇరువైపుల డ్రెయిన్ నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నా ఆచరణకు నోచుకోవడం లేదు. గ్రామానికి ఎంతో మంది సర్పంచులు మారినా, గ్రామంలో మండల స్థాయి నాయకులు ఉన్నా ఫలితం ఉండటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి రోడ్డుపై నిలిచిపోతున్న నీరు అక్కడే నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన



వెదజల్లుతుందని ప్రజలు చెబుతున్నారు. తక్షణమే రోడ్డుపై నిలిచిపోతున్న నీటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మేలు

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రతీ ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటేనే మేలు జరుగుతుందని మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు. బుధవారం నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం అమ్మాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. తద్వారానే ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతుందని అన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి.

ఆదిత్యలో రోడ్డు లైన్ సేఫ్టీపై సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో పెద్దాపురం మండల న్యాయసేవాధికార సంస్థ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్ లైన్స్ సేఫ్టీ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సదస్సులో జగ్గంపేట సిఐ లక్ష్మణరావు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని అన్నారు. రోడ్ ప్రయాణాలలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ బి.సూర్యనారాయణమూర్తి, న్యాయవాదులు ఎ.ప్రభుజీ, ఎం.రాంబాబు, సత్యవతి, అప్పలకొండ, ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎస్‌వివిఎస్.కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ జాతరకు గురువారం అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు క్యూలైన్లు, పారిశుద్ధ్య పనులను బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌లైన్ క్లోరినేషన్ ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని అచ్చంపేట, రావువారి చంద్రంపాలెం గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఇన్‌లైన్ క్లోరినేషన్ విధానంలో తాగునీటి సరఫరాను ప్రారంభించామని ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణతన్‌రెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. గతంలో తాగునీటిని ట్యాంకుల్లో నింపి క్లోరినేషన్ చేసేవారమన్నారు. ప్రస్తుతం ఈ విధానానికి స్వస్తి పలికి నూతనంగా పైప్ లైన్లో క్లోరినేషన్ టాబ్లెట్ పెడుతున్నామన్నారు. అచ్చంపేటలో నిర్మించిన ఈ విధానాన్ని సర్పంచ్ వి.శ్రీరామకృష్ణ శ్రీనివాసనారాయణభూషణరావు ప్రారంభించారని తెలిపారు.

కాపు సామాజికవర్గం సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

గత ఐదేళ్ల పాలనలో కాపు సామాజికవర్గానికి ఎటువంటి న్యాయం జరగలేదని, కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను పలువురు కాపునాడు నాయకులు కోరారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎను వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పాలనలో కాపు సామాజికవర్గానికి న్యాయం చేయాలని, అందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య కాపునాడు అధ్యక్షులు వాడా ప్రసాదరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిరెడ్డి కొండలరావు, ఉపాధ్యక్షులు తమ్మల శ్రీరామమూర్తి, అడపా ప్రకాష్‌నాయుడు, గండి కిషోర్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఒపితో అవస్థలు

- వెంటాడుతున్న సర్వర్ సమస్య
- క్యూలైన్లోనే గంటల తరబడి నిరీక్షణ
- రోగులకు తప్పని ఇబ్బందులు



ఒపి వద్ద కిక్కిరిసిన రోగులు, వారి సహాయకులు

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వాసుపత్రుల్లో అమలౌతున్న ఆన్‌లైన్ ఒపితో రోగులు అవస్థలు పడుతున్నారు. అత్యవసర వైద్య సేవలను పక్కన పెడితే రోజువారీ వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఈ విధానంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అసలే నీరసంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఒపి చీటీలను అందు కోవాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. గంటల తర బడి క్యూలైన్లలో ఉండి తరువాత సర్వర్ సమస్య తలెత్తితే ఒపి చీటీ కోసం నిరీక్షణ తప్పడం లేదు.

రౌతులపూడి ప్రభుత్వాసుపత్రికి నిత్యం వందలాదిమంది రోగులు వస్తుంటారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు చెందిన రోగులతోపాటు, శంఖవరం, కోటనందూరు మండలాల నుంచి సైతం ఇక్కడి సిహెచ్‌సికి వస్తుంటారు. ప్రతీ రోజు సిహెచ్‌సికి 300 నుంచి 500 మంది వరకూ రోగులు వస్తుంటారు. ఎంతమంది రోగులు వచ్చినా ఒకే కౌంటర్ నుంచి ఆన్‌లైన్ ఒపి చీటీలను తీసుకోవాల్సివుంది. ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకుని క్యూలైన్లో ఉన్న రోగులు గంటల తరబడి నిల్చుంటున్నారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగుల్లో అత్యధికం పేద ప్రజలకు చెందిన వారే అధికంగా ఉంటారు. ఒపి చీటీకి వచ్చిన వారు తప్పనిసరిగా సెల్‌ఫోన్ తీసుకురావాలనే నిబంధన సైతం రోగులను ఇబ్బంది పెడుతోంది. సెల్ ఫోన్ లేకుండా వచ్చిన రోగులు ఇతరులను బ్రతిమాలుకోవాల్సిన పరిస్థితులు కన్పిస్తున్నాయి. తీరా వారి సెల్‌ఫోన్ నెంబర్ చెప్పిన తరువాత ఒటిపి వచ్చే సమయంలో ఆన్‌లైన్ నెట్‌వర్క్ సమస్యతో సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఆ రోగుల పడుతున్న బాధ వర్ణనాతీతం. ఇదిలావుంటే, గంటల తరబడి క్యూలైన్లలో ఉండి ఒపి చీటీ తీసుకుని వైద్యం వద్దకు వెళ్లిన రోగులకు అవసరమైన మందులను ఆ చీటీలపై రాస్తున్నారు. వైద్యులు రాసి ఇచ్చిన చీటీని మందులు ఇచ్చిన తరువాత ఆ చీటీని వారి వద్దే ఉంచిపోతుంది. దీంతో తిరిగి ఆసుపత్రికి రావాల్సివస్తే మళ్లీ ఒపి చీటీ కోసం ఇబ్బందులు తప్పడం లేదు. ఆన్‌లైన్ ఒపి చీటీల వ్యవహారంలో జరుగుతున్న ఇబ్బందులపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి గతంలో అమలు చేసిన విధానాన్ని పునరుద్ధరించాలని రోగులు కోరుతున్నారు.

ఆన్‌లైన్ ఒపిని రద్దు చేయాలి

మండల కేంద్రమైన రౌతులపూడి పిహెచ్‌సిలో వైద్య సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఒక్కో సమయంలో సెల్‌ఫోన్ లేకపోవడంతో ఆన్‌లైన్ ఒపి చీటీ అందడం లేదు. దీంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. తక్షణమే ఆన్‌లైన్ ఒపి చీటీ విధానాన్ని రద్దు చేయాలి.

గింజల లోవరాజు, రౌతులపూడి

50 పడకలకు పెంపుదల చేయాలి

రోజు రోజుకి పెరుగుతున్న ఇన్‌పేషెంట్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న 30 పడకల నుంచి 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సీజనల్ వ్యాధులతో వివిధ గ్రామాల నుంచి వైద్య సేవలు నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. దీంతో ఆసుపత్రిలో లేకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. రోగుల బంధువులు విశ్రాంతి తీసుకునే ప్రదేశాల్లో కూడా రోగులకు వైద్య సేవలు అందించవలసిన దుస్థితి ఇక్కడ నెలకొంది. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతోపాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ యాజమాన్య పద్ధతులతో ఆక్వా అభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆక్వా సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా లాభాలు సాధించవచ్చని తాళ్లరేవు మత్స్యశాఖ ఎడి లావణ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపిడిఒ గోపి అధ్యక్షతన జాతీయ మత్స్య రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనామి రొయ్య సాగులో హేచరీ వద్ద నుంచి రొయ్య సీడ్ కొనుగోలు, సీడ్ నాణ్యతపై పరీక్షలు నిర్వహించాలన్నారు. కాకినాడ ఎస్ఎవిటిలో రైతులకు ఉచితంగా అందిస్తున్న పలు రకాల పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొయ్య సాగులో అత్యధికంగా కనిపించే ఇహెచ్‌పి వ్యాధికి మందు లేదని, ఆ వ్యాధి సోకిన రొయ్యలను వెంటనే పట్టుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లేవనెత్తిన అనుమానాలను అధికారులు నివృత్తి చేశారు. ఆక్వా పంటలకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని రాయుడు గంగాధర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు జి. గోపి, ఎస్.సుహాసిని, సహాయకులు పాల్గొన్నారు.

నవోదయలో ఉమర్ అలీషా విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని గెద్దనాపల్లి గ్రామంలో ఉన్న డాక్టర్ ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి సింగం వెంకట్ అశ్వంత్ పెద్దాపురం జవహర్ నవోదయలో ఉత్తమ ప్రతిభను చాటుకున్నాడు. సెకండ్ మెరిట్ లిస్టులో సీటు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఐనకోటి శ్రీగంగాధర్ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ అశ్వంత్‌ను కరస్పాండెంట్‌తోపాటు, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

తప్పనిసరిగా హెల్మెట్లు ధరించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారంతా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని డిఎస్‌పి లతాకుమారి సూచించారు. బుధవారం స్థానిక బ్యాంకు కాలనీలో రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణాల్లో హెల్మెట్లు ధరించకపోవడం వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అనంతరం అవగాహన ర్యాలీని డిఎస్‌పి ప్రారంభించారు. మున్సిపల్ సెంటర్, దర్గా సెంటర్ మీదుగా కొత్తపేట గుర్రాల సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.సురేష్, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసు సిబ్బంది, ఆర్‌టిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ అయిన తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం గ్రామ కాపురస్తులు రామకృష్ణ కాలనీ వాస్తవ్యులు **జలదాని తాతారావు గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, రాజానగరం మండలం, వెలుగుబంద గ్రామం, **ఆర్.ఎస్. నెం. 573 పూర 6 ఎకరాల 58 సెంట్లు జిరాయితీ భూమిని** నల్లజర్ల సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో 1వ పుస్తకం 1639 వాల్యూమ్ 402 to 404 పుటలు **డాక్యుమెంట్ నెం. 6534/1982** లో క్రయం పొందియున్నారు. ఈ ఆస్తి మా క్లయింటు తాలూకా అయ్యి వున్నది. సదరు ఆస్తిపై ఆక్రమంగా లాభం పొందే ఉద్దేశ్యంతో బినామీలు గాని, అగ్రిమెంటులు గాని, క్రయములు గాని చేయుటకున్నట్లు మా క్లయింటుకి తెలియ వచ్చినది. అట్లు చేసిన లావాదేవీలు ఏమియు చెల్లనేరవని, అట్లు చేయుటకు ప్రయత్నించినచో మా క్లయింటు ద్వారా లా ప్రకారం చర్యలు తీసుకోనబడును అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

మానుకొండ టోని, అడ్వకేట్
తణుకు, సెల్: 9848756811

NOTICE

IN THE COURT OF THE I ADDITONAL CIVIL JUDGE; (JUNIOR DIVISION) TADEPALLIGUDEM

I.A.No.4/2022 IN
O.S.No. 2/2022

Between:
1. Gouthu Subbarao and another
...Petitioner/ Plaintiff
AND
1. Gouthu Sri Shanshak and others
...Respondent/Defendant

To.
3rd Respondent/Defendant:
1. Maddala Sesha Padma Kumari, W/o. Srinivasa Chakravathi, D.No.70-17A-14/2A, Sasikanth Nagar, Kakinada Urban, East Godavari District-533003.

Please take notice that the above suit is filed by the petitioner/plaintiff against the respondent/defendant. The matter is posted for the appearance of the above 3 rd respondent/defendant on dt.12-08-2024 from 10.30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE,
N. SURYA MANI,
Advocates,
Tadepalligudem
Date: 09-07-2024
Tadepalligudem

IN THE COURT OF THE 9TH ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY COURT :: RAJAHMUNDRY E.G.DT
I.A. No. 1360 / 2023.
I.A. No. 1361 / 2023.
O.S. No. 178 /2017.

శ్రీమతి కదలి నాగలక్ష్మి ...పిటిషనరు వాది
మరియు
1) శ్రీ వారెంకాల్ల సత్యనారాయణ (died),
2) శ్రీమతి వారెంకాల్ల వెంకటలక్ష్మి వగైరా.
రెస్పాండెంట్లు / ప్రతివాదులు.

To:-
6వ రెస్పాండెంట్ / ప్రతివాది:-
దాయిరాల శ్రీనివాసరావు, తండ్రి మహాలక్ష్మి, వయస్సు 51, హిందూ, వ్యాపారం, డోర్ నెం. 2-148, తులసలంక, ఆత్రేయపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై పేరుగల పిటిషన్ I.A. No. 1360 / 2023, I.A. No. 1361 / 2023 in O.S 178/2017 సంగతులు మీకు నిమిత్తం 6వ రెస్పాండెంట్ / ప్రతివాదికి కోర్టు ద్వారా నోటీసు ఇచ్చినప్పటికీ రిజిస్టర్ పోస్టు ద్వారా మరియు స్వయంగా నోటీసులు పంపినప్పటికీ సదరు 6వ రెస్పాండెంట్ / ప్రతివాది బుద్ధిపూర్వకంగా avoid చేయుచున్నారు కావున సదరు 6వ రెస్పాండెంట్ / ప్రతివాది పై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు సర్వీసు చేయుటకు గాను గౌరవ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు తేది. 31-07-2024 వ తేదిన ఉదయం 10-30ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో మీరు పై దావా సంగతి యందు తగిన ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 31-07-2024.
కొవ్వూరు, తేదీ. 9-07-2024.
పిటిషనరు వారి తరపు అడ్వకేట్,
తిరుమల్ నాయిడు,
సెల్ : 9849847197.
కొవ్వూరు, తూ.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మహారాష్ట్రి 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), తణుకు వారి కోర్టులో
ఓ.యస్. నెం. 530/2023

పిటిషన్:
నవ్య కృష్ణ ఇండస్ట్రీస్, పెనుగొండ, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్, పాదల పోతురాజు ...వాది
మరియు
కానుమిల్లి ఫణికుమార్ ...ప్రతివాది
ప్రొప్రయిటర్: ఫణికుమార్ ఆర్‌సిసి పైప్స్, 395/1, నందిని స్ట్రీట్ ఎదురుగా, మెయిన్‌రోడ్, నిడదవోలు - 534301, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా, నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

వాది తరఫున దాఖలు చేసిన ప్రకటన
పై నెంబరు దావా, వాది ఖాతా పుస్తకంలో మీ బాకీ మరియు వడ్డీ అసగా రూ. 47,370/-లు వసూలు నిమిత్తం దాఖలు చేయగా మీకు కాగితాలు దావా సమన్లు తీసుకోకుండా శ్రీకోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున మీరు దీ. 09-08-2024వ తేదీన ఉదయం 10.30 గం||లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కాని ఎడల, మీ వాదోపవాదనలు దావా విచారణ మరియు తీర్మానం జరుగునని ఇందు మూలంగా తమకు తెలియజేయడమైనది.

శ్రీ గోటేటి భాస్కరమూర్తి
శ్రీ గోటేటి సత్య వెంకట వరప్రసాద్
అడ్వకేట్స్, తణుకు
తణుకు
దీ.10-7-24 సెల్: 9333444355

NOTICE

IN THE COURT OF THE I ADDITONAL CIVIL JUDGE; (JUNIOR DIVISION) TADEPALLIGUDEM

I.A.No.3/2022 IN
O.S.No. 2/2022

Between:
1. Gouthu Subbarao and another
...Petitioner/ Plaintiff
AND
1. Gouthu Sri Shanshak and others
...Respondent/ Defendant

To.
3rd Respondent/Defendant:
1. Maddala Sesha Padma Kumari, W/o. Srinivasa Chakravathi, D.No.70-17A-14/2A, Sasikanth Nagar, Kakinada Urban, East Godavari District-533003.

Please take notice that the above suit is filed by the petitioner/plaintiff against the respondent/defendant. The matter is posted for the appearance of the above 3 rd respondent/defendant on dt.12-08-2024 from 10.30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE,
N. SURYA MANI,
Advocates,
Tadepalligudem
Date: 09-07-2024
Tadepalligudem

మహారాష్ట్రి మార్టూరు 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
మార్టూరు, ప్రకాశం జిల్లా.
ఐ.ఏ. నెం: 16/2023
ఇన్
ఎ.ఎస్. నెం: /2023

చెల్లు సూర్యనారాయణ మరియు ఇతరులు .... అప్పిలెంట్స్
వర్సెస్
గొల్ల వెంకట సూర్యనారాయణ (చనిపోయినందున) కోటిపాకల బాల వెంకట జగదీష్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

టు,
ఆర్2,
కోటిపాకల బాల వెంకట జగదీష్,
వయస్సు: 56 సం॥
నివాసం: డోర్ నెం: 31-1-33a,
జండా పంజా రోడ్
రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పిలెంట్స్, రెస్పాండెంట్స్ మీద అప్పీలు దావా వేసియున్నారు. తేదీ: 18-8-2022న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దరిశి, ఓ.ఎస్. 137/2014 డిక్రీ మీద అప్పిలెంట్స్ నెంబరు 2 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి ఐ.ఎ. నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు ఐ.ఏ. నోటీసులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు 29-07-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షములో విమర్శ చేసి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుమేరకు //
వాయిదా: 29-07-2024

మద్దిరెడ్డి శ్రీరామిరెడ్డి
అడ్వకేట్, మార్టూరు
సెల్: 9440183063.

ప్రకటన

నా క్లయింటు అయిన రి.అప్పారావు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రాజమహేంద్రవరం Main Branch బ్యాంక్ బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా వారి సంబంధిత నాకు ఇచ్చిన సమాచారం మేరకు ... ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రాజమహేంద్రవరం
వి.సూర్యనారాయణ మూర్తి
బ్యాంక్ తరపు అడ్వకేట్
సెల్ :9885665808